నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
02.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
17 ఏప్రిల్ 2024
పేజీలు 8

**యుద్ధ నౌకలు**

ఐఎన్ఎస్ అగ్రే, ఐఎన్ఎస్ అక్షయ్ యుద్ధ నౌకలను ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి భార్య నీతా చౌదరి మార్చి 13న కోల్‌కతాలో ప్రారంభించారు. తీర జలాల్లో నిఘాకు, యాంటీ సబ్‌మెరైన్ కార్యకలాపాలను మరింత ముమ్మరం చేసేందుకు వీటిని రూపొందించారు. వీటిని 80 శాతం దేశీయ పరిజ్ఞానం, పరికరాలతో తయారు చేశారు. దీంతో ప్రపంచంలో కొత్త తరం యుద్ధనౌకలు, సబ్‌మెరైన్‌లు, ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్లు తయారు చేస్తున్న దేశాల సరసన భారత్ చేరింది.

# జాతీయాదాయ విశ్లేషణ స్పష్టంగా దేన్ని తెలుపుతుంది?




1. **స్టేట్‌మెట్స్**
ఎ. జాతీయాదాయాన్ని తొలిసారి అంచనా వేసిన ఆర్థికవేత్త – దాదాభాయ్ నౌరోజీ
బి. జాతీయాదాయాన్ని తొలిసారి శాస్త్రీయ పద్ధతిలో లెక్కించిన ఆర్థికవేత్త – వీకేఆర్ రావు
సి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జాతీయాదాయాన్ని లెక్కించింది – జాతీయాదాయ కమిటీ
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి, సి తప్పు
2) ఎ తప్పు, బి, సి సరైనవి
3) ఎ, బి, సి తప్పు
4) ఎ, బి, సి సరైనవి

2. **జాతీయాదాయ కమిటీలో సలహాదారులు ఎవరు?**
ఎ. సైమన్ కుజునెట్స్
బి. డిర్క్‌సెన్ (Dirksen)
సి. జేఆర్ఎన్ స్టోన్
డి. పీసీ మహలనోబిస్
1) ఎ, బి సరైనవి, సి, డి తప్పు
2) బి, డి సరైనవి, ఎ, సి సరికావు
3) ఎ, బి, సి సరైనవి, డి తప్పు
4) అన్నీ సరైనవే

3. **కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. భారతదేశంలో మొదటి బేస్ ఇయర్ (ఆధార సంవత్సరం)గా 1948–49 గుర్తింపు
బి. భారతదేశంలో ప్రస్తుత ఆధార సంవత్సరం 2011–12
సి. కేంద్ర గణాంక సంస్థ (సీఎస్‌వో)ను 1952లో ఏర్పాటు చేశారు
డి. ప్రస్తుతం జాతీయాదాయాన్ని లెక్కిస్తున్న సంస్థ జాతీయ గణాంక సంస్థ (ఎన్ఎస్‌వో)
1) ఎ, బి సరైనవి, సి, డి తప్పు
2) సి, డి సరైనవి, ఎ, బి తప్పు
3) ఎ, బి, సి సరైనవి, డి తప్పు
4) ఎ, బి, డి సరైనవి, సి తప్పు

4. **జాతీయాదాయ మదింపులో లేని పద్ధతి ఏది?**
ఎ. ఉత్పత్తి మదింపు
బి. మేట్రిక్ మదింపు
సి. ఆదాయ మదింపు
డి. ఎగుమతి–దిగుమతి మదింపు
ఇ. వ్యయ మదింపు
1) ఎ, సి, డి 2) ఎ, బి, సి, ఇ
3) బి, డి 4) ఎ, బి, సి, డి, ఇ

5. C+I+G+(X–M)–IT+Sub **అనే సమీకరణం దేన్ని సూచిస్తుంది?**
1) మార్కెట్ ధరల్లో నికర జాతీయోత్పత్తి
2) మార్కెట్ ధరల దృష్ట్యా స్థూల దేశీయోత్పత్తి
3) ఉత్పత్తి కారకాల దృష్ట్యా స్థూల దేశీయోత్పత్తి
4) ఉత్పత్తి కారకాల దృష్ట్యా స్థూల జాతీయోత్పత్తి

6. **కింది వాటిలో సరైన ప్రవచనం కానిది?**
ఎ. రాష్ట్ర ఆదాయాన్ని లెక్కించే సంస్థ DES
బి. జాతీయాదాయ వృద్ధి రేటు నుంచి జనాభా వృద్ధి రేటు తీసివేస్తే తలసరి ఆదాయం వస్తుంది
సి. ప్రదేశం దృష్ట్యా జాతీయాదాయం అంటే స్థూల దేశీయోత్పత్తి
డి. పౌరుడి దృష్ట్యా జాతీయాదాయం అంటే స్థూల జాతీయోత్పత్తి
1) ఎ, సి, డి 2) బి, సి, డి
3) బి 4) ఎ, బి, సి, డి

7. **వ్యయార్హ ఆదాయం దేనికి సమానం?**
1) వ్యష్టి ఆదాయం – ప్రత్యక్ష పన్నులు
2) వ్యష్టి ఆదాయం – పరోక్ష పన్నులు
3) వ్యష్టి ఆదాయం – బీమా చెల్లింపులు
4) వ్యష్టి ఆదాయం – బదిలీ చెల్లింపులు

8. **2022–23 ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో ముందస్తు అంచనాల ప్రకారం ప్రస్తుత ధరల్లో తలసరి ఆదాయం ఎంత?**
1) 1,48,524 2) 1,72,276
3) 1,78,276 4) 1,69,524

9. **స్టేట్‌మెంట్స్**
ఎ. స్థిర ధరల ప్రకారం 2022–23 సంవత్సరంలో భారతదేశ తలసరి ఆదాయం– 98,374
బి. స్థిర ధరల ప్రకారం 2022–23 సంవత్సరంలో భారతదేశ తలసరి ఆదాయ వృద్ధి రేటు– 6.3 శాతం
సి. స్థిర ధరల ప్రకారం 2022–23 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర తలసరి ఆదాయం– 1,69,006
డి. స్థిర ధరల ప్రకారం 2022–23 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర తలసరి ఆదాయ వృద్ధి రేటు– 6.8 శాతం
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ, బి సరైనవి, సి, డి తప్పు
2) ఎ, బి, సి సరైనవి, డి తప్పు
3) సి, డి సరైనవి, ఎ, బి తప్పు
4) అన్నీ సరైనవే

10. **2022–23 సంవత్సరంలో ప్రస్తుత ధరల ప్రకారం తెలంగాణ రాష్ట్ర జీఎస్‌డీపీ (స్థూల దేశీయ రాష్ట్ర ఉత్పత్తి) ఎంత?**
1) రూ.13,13,391 కోట్లు
2) రూ.13,10,391 కోట్లు
3) రూ.13,18,391 కోట్లు
4) రూ.13,14,391 కోట్లు

11. **2022–23 సంవత్సరంలో ప్రస్తుత ధరల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక రంగంలో ఏ ఉప రంగం అధిక వృద్ధి రేటు నమోదు చేసుకున్నది?**
1) పశు సంపద 2) మత్స్య సంపద
3) పంటలు 4) అటవీ సంపద

12. **జాతీయాదాయ లెక్కింపులో రెండు పర్యాయాల వల్ల కలిగే పర్యవసానం?**
1) అధిక అంచనా
2) తక్కువ అంచనా
3) సరైన అంచనా
4) అంచనాపై ప్రభావం ఉండదు

13. **చక్రీయ ఆదాయ ప్రవాహ ప్రక్రియలో కింది వాటిలో ఏది వృథా కానిది?**
1) పొదుపులు 2) ప్రభుత్వ వ్యయాలు
3) పన్నులు 4) దిగుమతులు

14. **దేశంలో ఉత్పత్తి మదింపు పద్ధతి ద్వారా ఆదాయం లేదా దేశీయ ఉత్పత్తిని లెక్కగట్టే రంగాలను గుర్తించండి?**
ఎ. వ్యవసాయం బి. అడవులు
సి. చేపల పెంపకం డి. గనులు
ఇ. రిజిస్టర్ చేసిన పరిశ్రమలు
1) ఎ, సి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి, ఇ 4) ఎ, బి, సి, డి, ఇ

15. **ఉత్పత్తి ప్రక్రియలో చేసే ఇంటర్మీడియట్ వ్యయాలను పరిగణనలోకి తీసుకోకుండా అంచనా వేసిన మొత్తం ఉత్పత్తి విలువను ఏమంటారు?**
1) కలపబడిన నికర విలువ
2) కలపబడిన స్థూల విలువ
3) తగ్గించబడిన విలువ
4) సవరించిన విలువ

16. **2022–23 సంవత్సరంలో ప్రస్తుత ధరల వద్ద స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) వృద్ధి రేటు ఎంత?**
1) 16.3 శాతం 2) 19.7 శాతం
3) 13.8 శాతం 4) 18.1 శాతం

17. **తెలంగాణ స్టేట్ ఎట్ ఏ గ్లాన్స్ 2023 ప్రకారం దేశంలో, తెలంగాణలో ప్రసూతి మరణాల రేటు ఎంతగా నమోదైంది?**
1) దేశంలో 56, తెలంగాణలో 36
2) దేశంలో 100, తెలంగాణలో 56
3) దేశంలో 103, తెలంగాణలో 56
4) దేశంలో 97, తెలంగాణలో 59

18. **మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సరైనవి గుర్తించండి?**
ఎ. 2014–15 నుంచి 2022–23 సంవత్సరంలో తెలంగాణ జారీ చేసిన జాబ్ కార్డుల సంఖ్య– 13,45,616
బి. అత్యధిక వేతనాలు పొందుతున్న రాష్ట్రం– హర్యానా
సి. తక్కువ వేతనాలు పొందుతున్న రాష్ట్రం– అరుణాచల్‌ప్రదేశ్
డి. తెలంగాణ రాష్ట్రంలో రూ.300 వేతనాలు పొందుతున్నారు
1) ఎ, బి సరైనవి, సి, డి తప్పు
2) ఎ, బి తప్పు, సి, డి సరైనవి
3) ఎ, సి, డి సరైనవి, బి తప్పు
4) అన్నీ సరైనవే

19. **తెలంగాణ స్టేట్ ఎట్ ఏ గ్లాన్స్–2023 ప్రకారం దేశంలో, తెలంగాణలో శిశు మరణాల రేటు ఎంతగా నమోదైంది?**
1) దేశంలో 28, తెలంగాణలో 21
2) దేశంలో 27, తెలంగాణలో 20
3) దేశంలో 24, తెలంగాణలో 22
4) దేశంలో 28, తెలంగాణలో 23

20. **కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. తెలంగాణ రాష్ట్రంలో సాధారణ వర్షపాతం 906.3 మి.మీ.
బి. 2022–23 సంవత్సరం మన రాష్ట్రంలో నమోదైన వర్షపాతం– 1388 మి.మీ.
సి. మన రాష్ట్రంలో ఎక్కువ వర్షపాతం ఈశాన్య రుతుపవనాల ద్వారా నమోదవుతుంది
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, బి, సి 4) ఎ, సి

21. **తెలంగాణ రాష్ట్రంలో 2021–22 సంవత్సరంలో కింది వ్యవసాయ రంగ ఉత్పత్తులను ఎగుమతుల ఆధారంగా అవరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. పత్తి బి. తృణధాన్యాలు
సి. కాఫీ, టీ, మసాలాలు డి. మాంసం
1) బి, ఎ, సి, డి 2) ఎ, బి, డి, సి
3) ఎ, సి, బి, డి 4) ఎ, డి, సి, బి

22. **స్టేట్‌మెంట్స్**
ఎ. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీల సంఖ్య– 194
బి. తెలంగాణ రాష్ట్రంలో ఇ-నామ్ (e-NAM) పథకం అమలవుతున్న వ్యవసాయ మార్కెట్ కమిటీల సంఖ్య– 57
సి. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న రైతు బజార్ల సంఖ్య– 41
1) ఎ సరైనది, బి, సి తప్పు
2) బి, సి సరైనవి, ఎ తప్పు
3) ఎ, సి సరైనవి, సి తప్పు
4) అన్నీ సరైనవే

23. **కింది వాటిని జతపర్చండి?**

| ప్రాజెక్ట్ | జిల్లా |
|---|---|
| ఎ. నిజాంసాగర్ | 1. కామారెడ్డి |
| బి. సింగూరు | 2. సంగారెడ్డి |
| సి. సరళ సాగర్ | 3. వనపర్తి |
| డి. కోయిల్‌సాగర్ | 4. మహబూబ్‌నగర్ |

1) ఎ–1, బి–2, సి–3, డి–4
2) ఎ–1, బి–2, సి–4, డి–3
3) ఎ–1, బి–3, సి–2, డి–4
4) ఎ–1, బి–4, సి–3, డి–2

24. **20వ పశుగణ నివేదిక ప్రకారం పశుగణనలో సరైనవి గుర్తించండి?**
ఎ. మేకల జనాభా ప్రకారం దేశంలో తెలంగాణ స్థానం– 12
బి. గొర్రెల జనాభా ప్రకారం దేశంలో తెలంగాణ స్థానం– 1
సి. కోళ్ల జనాభా ప్రకారం దేశంలో తెలంగాణ స్థానం– 3
1) ఎ, బి, సి సరైనవి
2) బి, సి సరైనవి, ఎ తప్పు
3) ఎ, సి సరైనవి, బి తప్పు
4) సి సరైనది, ఎ, బి తప్పు

25. **ఒక దేశంలో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) కంటే దేశ జనాభా వేగవంతంగా పెరిగితే తలసరి ఆదాయం?**
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) నిలకడగా ఉంటుంది
4) జనాభాకు, స్థూల దేశీయోత్పత్తికి మధ్య సంబంధం లేదు

26. **మూడు రంగాల నమూనా గల ఆర్థిక వ్యవస్థలో లేని రంగం?**
1) వ్యాపార రంగం 2) విదేశీ రంగం
3) గృహ రంగం 4) ప్రభుత్వ రంగం

27. Deflatorను **దేనికి ఉపయోగిస్తారు?**
1) వస్తువు మార్పులో సర్దుబాటుకు
2) జీఎన్‌పీలో తగ్గుదల గణించేందుకు
3) ధరల స్థాయిలో మార్పులు సర్దుబాటు చేసేందుకు
4) జీఎన్‌పీలో అధిక పెరుగుదలను గణించేందుకు

28. **జాతీయాదాయ విశ్లేషణ స్పష్టంగా దేన్ని తెలుపుతుంది?**
1) పారిశ్రామికోత్పత్తి నిర్మాణాన్ని
2) వ్యవసాయోత్పత్తి నిర్మాణాన్ని
3) ఆర్థిక వ్యవస్థ నిర్మాణాన్ని
4) నివేదించని చట్టం వ్యతిరేక ద్రవ్యం

29. **నిరుద్యోగ భృతి అనేది ఒక ....**
1) బదిలీ చెల్లింపు 2) పన్ను చెల్లింపు
3) సామాజిక భద్రతా చెల్లింపులు
4) పరోక్ష పన్నుల చెల్లింపు

30. **జాతీయాదాయాన్ని అందించడంలో వివిధ రంగాల ద్వారా వచ్చే వాటాను అవరోహణ క్రమంలో అమర్చండి?**
1) తృతీయ రంగం, ప్రాథమిక రంగం, ద్వితీయ రంగం
2) తృతీయ రంగం, ద్వితీయ రంగం, ప్రాథమిక రంగం
3) ప్రాథమిక రంగం, ద్వితీయ రంగం, తృతీయ రంగం
4) ద్వితీయ రంగం, ప్రాథమిక రంగం, తృతీయ రంగం

31. **ఉత్పత్తి కారకాల దృష్ట్యా జీడీపీ నుంచి తరుగుదల మినహాయిస్తే వచ్చేది?**
1) ఉత్పత్తి కారకాల దృష్ట్యా జీఎన్‌పీ
2) ఉత్పత్తి కారకాల దృష్ట్యా ఎన్‌డీపీ
3) ఉత్పత్తి కారకాల దృష్ట్యా ఎన్ఎన్‌పీ
4) ఏదీకాదు

32. **నికర జాతీయోత్పత్తి (ఎన్ఎన్‌పీ) అంటే?**
1) GDP–D 2) NDP–D
3) GNP–D 4) NNP–D

33. **ఒక అధిక వ్యవస్థ మార్కెట్ ధరల్లోని జాతీయాదాయం, సబ్సిడీల మొత్తంలో పరోక్ష పన్నులు మినహాయిస్తే వచ్చేది?**
1) కారకాల వ్యయం వద్ద జాతీయాదాయం
2) మార్కెట్ ధరల్లో జాతీయాదాయం
3) ప్రస్తుత ధరల్లో జాతీయాదాయం
4) నిలకడ ధరల్లో జాతీయాదాయం

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1–4, | 2–3, | 3–4, | 4–3, |
| 5–3, | 6–3, | 7–1, | 8–2, |
| 9–4, | 10–1, | 11–3, | 12–1, |
| 13–2, | 14–4, | 15–2, | 16–2, |
| 17–3, | 18–4, | 19–1, | 20–1, |
| 21–3, | 22–4, | 23–1, | 24–1, |
| 25–2, | 26–2, | 27–3, | 28–3, |
| 29–1, | 30–2, | 31–2, | 32–3, |
| 33–1. | | | |

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

